క్లుప్తంగా

క్వార్టర్ల కేటాయింపునకు కౌన్సెలింగ్

మణుగూరుటౌన్: మణుగూరు ఏరియాలోని సింగరేణి వీపీకాలనీలో ఖాళీగా ఉన్న క్వార్టర్లకు మంగళవారం ఎంవీటీసీ కార్యాలయంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్ సారథ్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీపీకాలనీలో ఖాళీగా ఉన్న 46 క్వార్టర్లకు గాను మొత్తం 180 మంది దరఖాస్తు చేసుకోగా ఈ కౌన్సెలింగ్‌కు వచ్చిన వారిలో 46 మందికి కేటాయించారు. ఏరియా డీజీఎం పర్సనల్ ఎస్.రమేష్, ఏజీఎం సివిల్ డి.వెంకటేశ్వర్లు, గుర్తింపుసంఘం నాయకుడు వి.ప్రభాకర్‌రావు, ఎంవీటీసీ మేనేజర్ నాగేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ ఉదయ్‌కుమార్, శైలజలు పాల్గొన్నారు.

ఉచితంగా ఇవ్వాలి

భద్రాచలంటౌన్: రాష్ట్రంలోని రేషన్ కార్డు లబ్ధిదారులకు నిత్యవసర సరుకులు ఉచితంగా పంపిణీ చేయాలని పీఓడబ్ల్యూ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కెచ్చల కల్పన డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణంలోని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా కార్యాలయంలో పీఓడబ్ల్యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో ప్రజలకు ఆహారభద్రత కల్పించే ప్రణాళికలు కల్పించాలనే డిమాండ్స్‌లో మంగళవారం పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ.. దేశంలో పెరిగిన నిత్యావసరాలు, ఇంధన ధరల నేపథ్యంలో ప్రభుత్వాలు పేద ప్రజలకు నిత్యవసర సరుకులు ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొండా చరణ్, మునిగల శివ, రవి, కుమారి, రమణ, శాంత, ఖజీరా, సుహాసిని, నాగతర్నం తదితరులు పాల్గొన్నారు.

ఊట్లపల్లిలో శానిటేషన్ పనులు

అశ్వారావుపేటరూరల్: మండలంలోని ఊట్లపల్లి గ్రామ పంచాయతీలో మంగళవారం శానిటేషన్ పనులు చేపట్టారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కరోనా నేపథ్యంలో అప్రమత్తమైన గ్రామ పంచాయతీ సర్పంచ్ సాధు జోత్స్నబాయి, కార్యదర్శి శ్యామ్ ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లు, మురుగు కాల్వల్లో బ్లీచింగ్ చల్లించారు.

అప్రమత్తంగా ఉండాలి

అన్నపురెడ్డిపల్లి: మండలంలో కరోనా కేసులు పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక హెచ్చరించారు. మండల పరిధిలోని ఎర్రగుంట పీహెచ్‌సీలో మంగళవారం ఆమె మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్కులు ధరించాలని సూచించారు. జ్వరం, జలుబు, దగ్గు లక్షణాలు ఉన్న వారు వెంటనే పరీక్షలు చేయించుకోవాలన్నారు. మంగళవారం పీహెచ్‌సీ పరిధిలో మూడు కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్ తన్మయి, హెచ్‌ఎస్ నాగేశ్వరరావు, హెచ్‌వీ శారారాణి, పీహెచ్‌ఎన్ పూలమ్మ పాల్గొన్నారు.

బహుమతులు అందజేత

బూర్గంపాడు: ఐటీసీ పీఎస్‌పీడీలో పనిచేస్తున్న కార్మిక కుటుంబాలకు కార్మికశాఖ ఆధ్వర్యంలో ఐటీసీ సౌజన్యంతో కల్యాణ బహుమతులను అందించారు. ఐటీసీ పీఎస్‌పీడీలోని ఐదుగురు కాంట్రాక్ట్ కార్మిక కుటుంబాలకు రూ.50 వేల కల్యాణ బహుమతులను అందించారు. కార్యక్రమంలో కార్మికశాఖ ఉన్నతాధికారులు షరీబుద్దీన్, ఐటీసీ చీఫ్ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటరామారావు, వీరన్న పాల్గొన్నారు.

రామాలయానికి వితరణ

అశ్వాపురం: మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయం వార్షికోత్సవం సందర్భంగా ఆలయానికి ములుగు ఎమ్మెల్యే సీతక్క కుమారుడు ధనసరి సూర్య మంగళవారం స్థానిక నాయకుల ద్వారా ఆలయ కమిటీ వారికి రూ.10 వేలు వితరణ అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు ఓరుగంటి భిక్షమయ్య, వేములపల్లి రమేష్, తలపనేని కొండలరావు, ముప్పారపు సత్యనారాయణ, చిలకా వెంకటరామయ్య, సురేష్, దోసపాటి చింటూ తదితరులు పాల్గొన్నారు.

ఉపసంహరించుకోవాలి..

అశ్వారావుపేటరూరల్: పలు కులాలను ఎస్టీ జాబితాలో కలుపుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని ఆదివాసీ సేన రాష్ట్ర నాయకుడు, న్యాయవాది వూకే రవి కోరారు. మండల పరిధిలోని కేశప్పగూడెం గ్రామంలో మంగళవారం ఆదివాసీ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు కణితి వెంకటేష్, కుర్సం బాబురావు, సొందె సుమన్, పూనెం రమేష్, కె.కృష్ణ, సహదేవుడు, సోడెం సీతయ్య, దాట్ల చుక్కమ్మ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

అన్నపురెడ్డిపల్లి: ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు ఎస్‌కె.ఉమర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని మద్రిగూడెం, కట్టుగూడెం గ్రామాల్లో చేపట్టిన ఉపాధిహామీ పని వద్దకు వెళ్లి ఉపాధి కూలీలు సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేందర్, మహేష్‌బాబు, లత, రంగారావు పాల్గొన్నారు.

కథ మొదటికే వచ్చింది..

- నాడు ఆదివాసీలకు తాగునీటి ఎద్దడి
- పరిష్కారానికి ప్రభుత్వం బోరు ఏర్పాటు
- చోరీకి గురైన అనుసంధాన సోలార్ ప్యానల్ బాక్స్
- ఏడాదిగా నీటి కష్టాలు యథాతథం



వాగు చెలమలో నీరు తోడుకుంటున్న వలస ఆదివాసీలు



చెలమ నీటిని ఇళ్లకు మోసుకుని వెళ్తూ..

ములకలపల్లి: వలస ఆదివాసీలకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు. గొత్తికోయ గుంపులకు సైతం ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నాయని అధికారులు చెబుతున్నా, క్షేత్రస్థాయి నెలకొన్న అలసత్వం కారణంగా కార్యరూపం దాల్చడంలేదు. లక్షలు వెచ్చించినా లక్ష్యం చేరకపోవడం సంబంధిత శాఖ నిర్లక్ష్యాన్ని తేటతెల్లం చేస్తున్నాయి.

లక్షలు ఖర్చు చేసినా..

మండంలోని తాళ్లపాయ గ్రామపంచాయతీ కొమరంభీంనగర్‌లో 15 వలస ఆదివాసీ కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. సుమారు 20 ఏళ్ల కాలంగా వీరు ఇక్కడ జీవనం సాగిస్తున్నారు. కాగా వీరికి తాగునీటి వసతి కోసం గ్రామశివారులోని పల్లెప్రకృతి వనంలో బోరు వేశారు. మోటారు పనిచేసేందుకు సుమారు 8 లక్షల రూపాయల వ్యయంతో ప్రత్యేకంగా సౌరవిద్యుత్ ఆధారిత పంపు (సోలార్ యూనిట్) అమర్చారు. ఇంటింటికీ నల్లా కనెక్షన్ ఇచ్చారు. దీంతో తాగునీటి వెతలు తీరుతాయని అనుకున్నారు.

ప్యానెల్ బాక్స్ మాయం..

ఇంతవరకూ బాగానే ఉన్నా, సోలార్ సిస్టంకు అమర్చిన ప్యానెల్‌బాక్స్‌ను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. దీంతో మోటారు మూలనపడింది. ఈ యూనిట్ నిరుపయోగంగా మారింది. సుమారు ఏడాది కాలం గడుస్తున్నా, అధికారులు సమస్య పరిష్కారంపై దృష్టి సారించలేదు. ఈక్రమంలో గ్రామస్తులు కొన్నాళ్లు సుమారు కిలోమీటర్ దూరంలోని మిషన్ భగీరథ ఎయిర్‌వాల్వ్ నుంచి నీటిని తెచ్చుకున్నారు. ఐతే దీని నుంచి కూడా సక్రమంగా నీళ్లు రాకపోవడంతో గత్యంతరంలేని పరిస్థితుల్లో సుదూరంలోని వాగులను ఆశ్రయిస్తున్నారు.

చెలమ నీరే దిక్కు..

పిల్లాజల్లతో కలసి మహిళలు, వృద్ధులు సైతం వాగుల్లో చెలమ తీసి నీళ్లు సేకరిస్తూ, తమ అవసరాలను తీర్చుకుంటున్నారు. ప్రతిరోజూ వాగు వద్దకు వెళ్లి చిందెలు, బకెట్లతో నీళ్లు తెచ్చుకుంటున్నారు. వేసవి నేపథ్యంలో వాగుల్లో నీళ్లు అడుగంటితే తమ పరిస్థితి ఏంటని దీనంగా ప్రశ్నిస్తున్నారు. సంబంధితశాఖ అధికారులు దృష్టి సారించి, సమస్య పరిష్కరించాలని వారు అభ్యర్థిస్తున్నారు.

పట్టించుకోవడం లేదు



మంచినీళ్ల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు అసలే పట్టించుకోవడం లేదు. నీళ్ల కోసం చిన్నపిల్లలు కూడా వాగుల వద్దకు రావాల్సి వస్తోంది.

– పొడియం మంగయ్య, కొమరంభీంనగర్

సమస్య పరిష్కరించాలి



గ్రామంలో నెలకొన్న సమస్యను పరిష్కరించాలి. ఏడాది కాలంగా తాగునీటి తిప్పలు ఎదుర్కొంటున్నాం. వేసవి సమీపించింది. త్వరగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

– పొడియం సురేశ్, కొమరంభీంనగర్

ప్రశ్నించినందుకు సస్పెండ్ చేస్తారా?



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరుటౌన్: సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రశ్నించినందుకు బీఆర్‌ఎస్ నుంచి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సస్పెండ్ చేశారని పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విమర్శించారు. మణుగూరులో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు, నిరుద్యోగులు ప్రాణత్యాగంతో రాష్ట్రాన్ని సాధించుకుంటే, మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చారని పేర్కొన్నారు. కాగా, ఉమ్మడి జిల్లాలో పార్టీ అవసరాలకు పొంగులేటిని వాడుకుని, సిట్టింగ్ ఎంపీ టికెట్ ఇవ్వలేదని ఆరోపించారు. డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య మాట్లాడుతూ.. ఇతర పార్టీలో గెలిచి బీఆర్‌ఎస్‌లో చేరిన ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు. అధికారం, డబ్బు కోసం బీఆర్‌ఎస్‌లో చేరిన వారు పొంగులేటిని విమర్శించడం సరికాదన్నారు. వైస్ ఎంపీపీ కరివేద వెంకటేశ్వర్లు, నాయకులు శంకర్, కనకయ్య, తరుణ్‌రెడ్డి, సుబ్బారెడ్డి, తిరుమలేష్ పాల్గొన్నారు.

సస్పెండ్ చేయడం శుభపరిణామం

భద్రాచలంఅర్బన్: భద్రాచలంలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మావేశంలో మండల నాయకులు మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీ నుంచి పొంగులేటి శ్రీనన్నను సస్పెండ్ చేయడం శుభ పరిణామం అని, ఇంతకాలం శీనన్నకు ఎటువంటి షోకాజ్ నోటీస్ ఇవ్వకుండా సస్పెండ్ చేయడం వారి విజ్ఞతకే వదలేస్తున్నామని తెలిపారు. ఇకపై పొంగులేటి శ్రీనన్న అభిమానులంతా స్వేచ్ఛగా కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చన్నారు. తామంతా పార్టీ నుంచి బయటకు వచ్చాక తమపై కక్ష్య సాధింపు చర్యలు మొదలుపెట్టారని, మా నాయకులు పొంగులేటి శీనన్న, తెల్లం వెంకట్రావుల ఆదేశాలతో ముందుకు సాగుతామని అన్నారు. వారి గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మండల నాయకులు బొంబోతుల రాజీవ్, మహమ్మద్ నవాబ్, రత్నం రమాకాంత్, రాజీవ్, విజయ్, మహిళా నాయకురాళ్ళు గంగా భారతి తదితరులు పాల్గొన్నారు

బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా

దమ్మపేట: మండలంలోని పలు గ్రామాలకు చెందిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గీయులు బీఆర్‌ఎస్ పార్టీకి మంగళవారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా దమ్మపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో జారే ఆదినారాయణ మాట్లాడుతూ.. పొంగులేటిని బీఆర్‌ఎస్ నుంచి సస్పెండ్ చేయడానికి నిరసనగా 300 మంది బీఆర్‌ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు తెలిపారు. ఆయన ఏ పార్టీలో చేరినా వెంట నడుస్తామని చెప్పారు. ఎంపీటీసీలు కోటగిరి సత్యవతి, నాయుడు శ్రీను, నాయకులు రావు గంగాధరరావు, కోటగిరి సత్యంబాబు, చిన్నసెట్టి యుగేందర్, యర్రగొర్ల రాధాకృష్ణ, చక్కిరాల మల్లేశ్వరరావు, రావు రవిశంకర్, సాయిల నర్సీ, గోపిశాస్త్రి పాల్గొన్నారు.

ముఖ్య నాయకుల సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

దమ్మపేట: మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు నివాసంలో నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నియోజకవర్గ సమన్వయ కర్త శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు కమిటీలు ఏర్పాటు చేయడానికి ఈ ముఖ్య సమావేశం నిర్వహిస్తున్నామని అన్నారు. అధిష్టానం శ్రీకాంత్‌రెడ్డిని సమన్వయ కర్తగా పంపినట్లు, ప్రస్తుతం ఉన్న మండల కమిటీలను రద్దు చేసి, ముఖ్య నాయకుల సూచనల మేరకు నూతన కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అనంతరం ముఖ్య నాయకుల సలహాలు, సూచనల తీసుకుని, నూతన కమిటీల కోసం పలువురి పేర్లను పరిగణలోకి తీసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంకత మల్లికార్జునరావు, అత్తులూరి వెంకటరామారావు, పానుగంటి సత్యం, జెడ్పీటీసీ కొడగండ్ల వెంకటరెడ్డి, జేష్ఠ సత్యనారాయణచౌదరి, చిన్నశెట్టి చిట్టిబాబు, కందుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణం

దుమ్ముగూడెం: మండలంలోని రేగుబల్లి గ్రామంలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని అర్చకులు మంగళవారం వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలో నారాయణహోమం నిర్వహించి కల్యాణ తంతును నిర్వహించారు. తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆలయానికి భారీగా తరలివచ్చారు. కల్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. కల్యాణం జరిపించిన వారిలో అర్చకులు శివనాగస్వామి, దుర్గాప్రసాదచార్యులు, గణేష్‌చార్యులు ఉన్నారు. గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

టీ–సేవ్ లోగో ఆవిష్కరణ

అశ్వారావుపేటరూరల్: నిరుద్యోగుల బలిదానాలతో ఆవిర్భవించిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి హామీలను విస్మరించిందని వైఎస్‌ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షుడు సోయం వీరభద్రం అన్నారు. స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లోని దివంగత సీఎం డాక్టర్ వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాల వేసి, పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా టీ–సేవ్ లోగోను ఆయన మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం స్థానిక పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందుకూరి రాంబాబు, పెంకి వెంకటేశ్వర్లు, సోయం కృష్ణ, వూకే మోహన్‌రావు, జల్లారపు వెంకటేశ్వరరావు, కునసోతు రమేష్, ప్రసాద్, శ్రీరామ్, మూర్తి, తంకెల్ల ఏసుపాదం, కుర్సా వెంకటేష్, కుక్కల కృష్ణవేణి, తాటి రమణ, నరసింహారావు, కృష్ణ, అర్జున్, లోకేష్ పాల్గొన్నారు.

బందోబస్తు సఫలీకృతం

అశ్వాపురం: మణుగూరు డివిజన్ వ్యాప్తంగా పదో తరగతి పరీక్షా కేంద్రాలలో ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామని, దీంతో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని మణుగూరు డీఎస్పీ రాఘవేందర్‌రావు అన్నారు. మండలంలోని అశ్వాపురం, మల్లెలమడుగు జెడ్పీ పాఠశాలల పదో తరగతి పరీక్షా కేంద్రాలను డీఎస్పీ రాఘవేందర్‌రావు సందర్శించారు. పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తును డీఎస్పీ పరిశీలించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. సీఐ, ఎస్సైలతో మాట్లాడి పలు అంశాలపై చర్చించి సలహాలు, సూచనలు చేశారు. సీఐ శ్రీనివాసరావు, ఎస్సైలు జితేందర్, సురేష్ పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలని వినతి

మణుగూరురూరల్: మండలంలోని సమితిసింగారం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట నిబంధనలకు విరుద్ధంగా కొందరు స్థానికులు చేపడుతున్న ముత్యాలమ్మతల్లి, బొడ్రాయి నిర్మాణ పనులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సంఘం నాయకులు మంగళవారం ఎంపీడీఓ వీరబాబుకు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ.. మణుగూరులోని అంబేడ్కర్ సెంటర్ ఆధునీకరణ పనుల్లో భాగంగా సెంటర్‌లోని డాక్టర్ అంబేడ్కర్ విగ్రహాన్ని గతంలో తహసీల్దార్, ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్, సీఐ వంటి అధికారుల ఆధ్వర్యంలో సమితిసింగారం కార్యాలయం ఎదుట ఏర్పాటుకు తరలించడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు, సుందరీకరణ పనులకు పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు సైతం నిధుల మంజూరుకు ప్రభుత్వానికి నివేదికలు పంపించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో స్థానికులు కొందరు అంబేడ్కర్ విగ్రహ స్థలంలో ముత్యాలమ్మతల్లి గుడి నిర్మాణానికి పూనుకున్నారని తెలిపారు. తద్వారా ఘర్షణలు జరిగే అవకాశం ఉందన్నారు. ఈ విషయంపై చొరవ తీసుకుని ముత్యాలమ్మతల్లి గుడి నిర్మాణాన్ని ఆపేలా చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు. కార్యక్రమంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సంఘం నాయకులు నైనారపు నాగేశ్వరరావు, పాక వెంకటేశ్వర్లు, పప్పుల మణిబాబు, సిద్దెల తిరుమలరావు పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆశా'జ్యోతి'

మహాత్మా జ్యోతిరావుపూలే జయంతిని మంగళవారం నిర్వహించారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, పార్టీలు, ప్రజాసంఘాల భవనాల్లో, పురవీధుల్లో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని అన్నారు. దళితులు, మహిళల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. సమాజంలో ప్రతిఒక్కరి స్వేచ్ఛ, సమానత్వాలకు పాటుపడినట్లు, సంఘ సంస్కర్తగా పేరు సంపాదించినట్లు తెలిపారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



దమ్మపేట: జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



భద్రాచలం: ఐటీడీఏ అధికారుల నివాళి..



మణుగూరురూరల్: నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు



అశ్వారావుపేట: మాట్లాడుతున్న వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ అహ్మద్ హుస్సేన్



అన్నపురెడ్డిపల్లి: తహసీల్దార్ భద్రకాళి ఆధ్వర్యంలో..



మణుగూరుటౌన్: టీఆర్‌ఎస్ కార్యాలయంలో..



అశ్వాపురం: మండల పరిషత్ కార్యాలయంలో..



బూర్గంపాడు: నివాళులర్పిస్తున్న నాయకులు



చండ్రుగొండ: మండల పరిషత్ కార్యాలయంలో..



చర్ల: జయంతి వేడుకల్లో నాయకులు, విద్యార్థులు



అశ్వారావుపేటరూరల్: పూలమాల వేస్తున్న ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి



భద్రాచలంఅర్బన్: మాట్లాడుతున్న ఎంబి.నర్సారెడ్డి



గుండాల: పూలమాలలు వేస్తున్న దృశ్యం

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న గాజర్ల వీరభద్రం గురూజీ

ములకలపల్లి: సద్గురు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీసాయి సత్సంగం నేతృత్వంలో ములకలపల్లిలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ గాజర్ల వీరభద్రం గురూజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై సాయికిషోర్ రెడ్డి, జెడ్పీటీసీ సున్నం నాగమణి మాట్లాడారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శనగపాటి మెహరమణి. ములకలపల్లి ఉపసర్పంచ్ శనగపాటి అంజి, టీడీపీ మండల అధ్యక్షుడు తేళ్ల చెన్నయ్య, ఫౌండేషన్ సభ్యులు పద్దం బుజ్జి, బిక్కుమళ్ల వేణు, భాస్కర్, కొత్తగుండ్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇరుసలింగో–ఇందులగంగో జాతర



జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే పొదెం వీరయ్య

దుమ్ముగూడెం: మండల పరిధిలోని పైడిగూడెం గ్రామంలో కంగాల వంశస్థులు వారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఇరుస లింగో ఇందుల గంగో జాతర మంగళవారం నిర్వహించగా.. భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య పాల్గొని ప్రత్యేక పూజలను చేశారు. జాతర నిర్వాహక కమిటీ సభ్యులు ఆయనకు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... సాంప్రదాయంగా వస్తున్న ఈ జాతర మహోత్సవములను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం చాలా ఆనందకరమని తన సహకారం ఎల్లప్పుడూ ఆలయ కమిటీకి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంగాల వంశస్థులు మాజీ సర్పంచ్ కంగాల వెంకటేష్, పుల్లమ్మ, లక్ష్మణ్, మారయ్య, టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లంక అబ్బులు, నాయకులు బైరెడ్డి సీతారామారావు, శిరపు అప్పల్ రెడ్డి, ఉబ్బ వేణు, డివిజన్ యూత్ సెక్రటరీ లంక శివ, జిల్లా సోషల్ మీడియా చైర్మన్ కనుబుద్ది దేవా, లంక రాంప్రసాద్, కోడి చంటి, కణితి సమ్మయ్య, గుమ్మడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824
లక్ష్మయ్య, ACO - 8074270476
కొత్తగూడెం యాకుబ్ పాషా - 80083 21148
భద్రాచలం కె. హరేంద్ర - 99632 02011
పినపాక ఎన్. లక్ష్మయ్య - 80742 70476
ఇల్లందు బి. కిషన్ - 63052 41411
అశ్వారావుపేట ఎన్. దుర్గారాంప్రసాద్ -79979 58226
టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎస్. నాగశేషు, మేనేజర్- 99122 20600

టి. రాజేష్ - 90102 23783
ఎ. నాగేశ్వరరావు - 97054 44183
యస్.రవిబాబు - 99516 02914
కె. మధు - 97059 44416